పరిశీలించి.. పరిష్కరిస్తాం

- చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ
- ప్రజావాణికి ఆరు ఫిర్యాదులు

ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న ఆర్డీవో చంద్రకళ

చేవెళ్లటౌన్, జనవరి 20 : ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సమస్యలను ఆయా శాఖల అధికారులు పరిష్కరించేలా చూస్తామని చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ తెలిపారు. సోమవారం చేవెళ్లలోని అర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి చేవెళ్ల డివిజన్‌లోని చేవెళ్ల, షాబాద్, శంకర్‌పల్లి, మొయినాబాద్ మండలాల నుంచి మొత్తం ఆరు ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా అర్డీవో మాట్లాడుతూ.. భూ సమస్యలపై షాబాద్ మండలం నుంచి 3, మొయినాబాద్ నుంచి ఒకటి, రుణమాఫీ కాలేదని చేవెళ్ల నుంచి ఒకటి, గృహజ్యోతికి సంబంధించి ఒక్క ఫిర్యాదు అందినట్లు తెలిపారు. ఈ ఫిర్యాదులను సంబందిత శాఖ అధికారులకు పంపి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రజలు కలెక్టర్ కార్యాలయానికి వెళ్లే అవసరం లేకుండా వారికి అందుబాటులో ఉండేలా అర్డీవో కార్యాలయంలోనే ప్రజావాణి ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రాజశేఖర్, జూనియర్ అసిస్టెంట్ సంధ్య, ఆపరేటర్ సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి

కొత్తూరు, జనవరి 20: ఆపదలో ఉన్న పేదలు సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి అన్నారు. నందిగామకు చెందిన సుజాత, మధుపూర్‌కు చెందిన సుధాకర్ గౌడ్, దేవునిగూడ రాగ్య తండాకు చెందిన వినోద్, కొత్తూరుకు చెందిన సింధూజ, కృష్ణయ్యకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అత్యవసర పరిస్థితుల్లో పేదల వైద్యానికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జంగయ్యగౌడ్, భూపాల్‌రెడ్డి, సర్పంచులు, కౌన్సిలర్ గోపాల్‌గౌడ్, నాయకులు జహంగీర్, సుమదీర్, దినేష్ సాగర్, మధు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటాం

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

కడ్తాల్, జనవరి 20 : మండల పరిధిలో ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటామని మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్, ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్‌లో కల్యాణ్‌కార్ రఘు, ఎన్నేడ్ల జంగారెడ్డి, ఏశాల పెంటయ్య వివిధ కారణాలతో ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. అనంతరం వెంకటేశ్, శ్రీనివాస్‌రెడ్డి సమకూర్చిన రూ.18 వేలు (కుటుంబానికి ఆరు వేలు) ఆర్థిక సాయం అందజేశారు. పరామర్శించిన వారిలో బీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షుడు మల్లేశ్, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి, రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు మల్లారెడ్డి, నాయకులు కరుణాకర్‌రెడ్డి, మల్లేశ్, రంగారెడ్డి, అశోక్‌రెడ్డి, లింగయ్య, శివుడు, భువనేశ్వర్, శీను, భీష్మ, బాలమల్లేశ్, దశరథ్, శ్రీకాంత్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ఒడిలో జ్ఞాపకాల జడి

25 ఏండ్ల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు

మొయినాబాద్, జనవరి 20 : మండల పరిధిలోని కనకమామిడిలో ఉన్న జడ్పీహెచ్‌ఎస్‌లో 1999-2000 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు పాఠశాలలో చదువుకున్నారు. 25 ఏండ్ల క్రితం ఉన్నత చదువులు, ఆ తర్వాత ఉద్యోగ అవకాశాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లారు. అయినా తమ పాఠశాల జ్ఞాపకాలను మాత్రం మర్చిపోలేదు. మళ్లీ అందరూ కలుసుకోవాలనే ఆలోచనతో సోమవారం వారంతా ఒక్కచోట చేరారు. పాఠశాల చుట్టూ తిరుగుతూ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. బాల్యం, యవ్వనంలో తాము ఆడుకున్న చోట ఆటపాటలతో సందడి చేశారు. అప్పుడు పాఠ్యాంశాలు బోధించిన గురువులను ఆహ్వానించి సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వీరాచారి, బాలమల్లేశ్, నర్సింహులు, దామోదర్, పాండురంగం, విఠల్, లక్ష్మీకాంత్, రజినీకాంత్, శ్రీనివాస్, సుమన్ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభలను విజయవంతం చేయాలి

చేవెళ్లటౌన్, జనవరి 20 : రెవెన్యూ డివిజన్ పరిధిలో ఈ నెల 21 నుంచి 26 వరకు నిర్వహించే గ్రామ సభలను విజయవంతం చేసేందుకు అధికారులు కృషి చేయాలని అర్డీవో చంద్రకళ తెలిపారు. సోమవారం చేవెళ్లలోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు గ్రామ సభలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నేటి నుంచి మూడు రోజుల పాటు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల అమలుపై గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామ సభలకు వచ్చే లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. వ్యవసాయయోగ్యమైన భూములకే రైతు భరోసా సహాయం ఈ నెల 26 నుంచి అందించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిష్టయ్య, ఎంపీడీవో హిమ బిందు, వ్యవసాయ శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

విరాళం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకుడు విఘ్నేశ్ గౌడ్

చేవెళ్ల రూరల్, జనవరి 20 : చేవెళ్ల మండల పరిధిలోని తంగడిపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకొచ్చి విరాళాలు అందజేస్తున్నారు. సోమవారం గొల్లపల్లికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు కందికొండ విఘ్నేశ్ గౌడ్ ఆలయ నిర్మాణంలో తన వంతు సహకారంగా రూ.51 వేలు విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు విఘ్నేశ్ గౌడ్‌ను సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సత్తయ్య గౌడ్, రాములు గౌడ్, చంద్రయ్యగౌడ్, సుధాకర్ గౌడ్, నారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి, సుభాన్ రెడ్డి, కె.నారాయణ, ఎం.రవీందర్‌గౌడ్, ఎం.శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో నరేందర్‌రెడ్డి

యాచారం, జనవరి 20 : లబ్ధిదారుల ఎంపికను గ్రామ సభల ద్వారా పారదర్శకంగా చేపట్టాలని ఎంపీడీవో నరేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గ్రామ సభల నిర్వహణపై సన్నాహక సమావేశాన్ని ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. గ్రామ సభల ద్వారా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు. ఆయా పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల పూర్తి జాబితాను ప్రజల ముందుంచాలన్నారు. వీటిపై ప్రజలు, ప్రజాప్రతినిధులు హాజరై తమ సలహాలు, సూచనలు, అభ్యంతరాలు ఇవ్వాలని సూచించారు. గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ అయ్యప్ప, ఎంపీవో శ్రీలత, వ్యవసాయ అధికారి రవినాథ్, ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

28న సీపీఐ సమావేశం

చేవెళ్లటౌన్, జనవరి 20 : చేవెళ్లలో ఈ నెల 28న నిర్వహించే సీపీఐ సమావేశానికి కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో సీపీఐ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభులింగం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ చారి, సీనియర్ నాయకులు సుభాన్ రెడ్డి, అంజయ్య, సత్తిరెడ్డి, మంజుల, లలిత, సుగుణమ్మ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

భూముల వివరాలు సేకరణ

మొయినాబాద్, జనవరి 20: పంటల సాగుకు అనుకూలమైన భూములను సర్వే చేసి వివరాలు సేకరించామని తహసీల్దార్ గౌతంకుమార్ అన్నారు. సోమవారం అజీజ్‌నగర్, నాగిరెడ్డిగూడ, బాకారంజాగీర్, చిన్నషాపూర్ గ్రామాల్లో పర్యటించి వ్యవసాయయోగ్యమైన భూములను వివరాలు సేకరించారు.కార్యక్రమంలో ఏవో అనురాధ, ఆర్ఐలు రోజారాణి, సుజిత్‌రెడ్డి, ఏఈవోలు కుమార్, సునీల్ పాల్గొన్నారు.

దేవునిఎర్రవల్లిలో సీసీ రోడ్డు పరిశీలన

సీసీ రోడ్డును పరిశీలిస్తున్న హైదరాబాద్ బీఎస్‌ఎన్‌ఎల్ బోర్డు సభ్యుడు సామ మాణిక్యారెడ్డి

చేవెళ్ల రూరల్, జనవరి 20 : చేవెళ్ల మండల పరిధి దేవునిఎర్రవల్లిలో ఎంపీ ల్యాడ్స్ నిధులు రూ.5 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును మాజీ సర్పంచ్, హైదరాబాద్ బీఎస్‌ఎన్‌ఎల్ బోర్డు సభ్యుడు సామ మాణిక్యారెడ్డి సోమవారం పంచాయతీ కార్యదర్శి చంద్రకాంత్‌తో కలిసి పరిశీలించారు. ఆయన వెంట గ్రామస్తులు ఎదిరె శ్రీశైలం, మాజీ వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

తుర్కయాంజాల్ మున్సిపల్ పరిధిలో రూ.81 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు, మున్సిపల్ నూతన కార్యాలయ నిర్మాణ పనులను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. - తుర్కయాంజాల్, జనవరి 20

విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

పెద్దఅంబర్‌పేట, జనవరి 20: మున్సిపాలిటీ పరిధిలోని పసుమాములలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చంద్రయూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు మోడపు సత్యనారాయణగౌడ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జీవిత చరిత్రపై సోమవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీలత, పాండు, బాలమణి, ప్రతాప్‌రెడ్డి, ధనంజయ, పద్మ పాల్గొన్నారు.

నేటి నుంచి గ్రామ సభలు

యాచారం, జనవరి 20 : మండల పరిధిలో నాలుగు రోజుల పాటు గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నరేందర్ రెడ్డి తెలిపారు. 21న నందివనపర్తి, నజ్దిక్ సింగారం, మంథన్ గౌరెల్లి, అయ్యవారిగూడ, మల్కీజ్‌గూడ, కేసితండా, 22న గడ్డమల్లయ్యగూడ, తులేఖుర్ధు, చౌదర్‌పల్లి, గున్‌గల్, ధర్మన్నగూడ, యాచారం, 23న తక్కళ్లపల్లితండా, మాల్, తక్కళ్లపల్లి, తమ్మలోనిగూడ, నల్లవెల్లి, కొత్తపల్లి, 24న కురుమిద్ద మేడిపల్లి, చింతపట్ల, తాటిపర్తి, నానక్‌నగర్, మొండిగౌరెల్లిలో సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

పెద్దఅంబర్‌పేట : పలు పథకాల్లో లబ్ధిదారుల ఎంపిక కోసం మంగళవారం నుంచి ఈ నెల 25 వరకు వార్డుల వారీగా గ్రామ సభలు నిర్వహించనున్నట్టు మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి తెలిపారు. లబ్ధిదారుల ఎంపికకు అధికారులను నియమించామన్నారు.

కడ్తాల్ : మండల పరిధిలో మూడు రోజుల పాటు గ్రామ సభలు నిర్వహిస్తున్నామని ఎంపీడీవో సుజాత తెలిపారు. 21న అన్మాస్‌పల్లి, నార్లకుంట తండా, బాలాజీనగర్, గోవిందాయిపల్లితండా, చల్లంపల్లి, కొండ్రిగానిబోడుతండా, 22న కడ్తాల్, చరికొండ, కర్కల్‌పహాడ్, మ్రరిపల్లి, రావిచేడ్, రేఖ్యాతండా, సాలార్‌పూర్, న్యామతాపూర్, 23న మక్తమాదారం, ముద్విన్, పల్లెచెల్కతండా, ఎక్వాయిపల్లి, మైసిగండి, పెద్దవేములోనిబావితండా, వాసుదేవ్‌పూర్, గాన్గుమార్ల తండాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఆమనగల్లు : మున్సిపాలిటీ పరిధిలో వార్డుల వారీగా వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ వసంత తెలిపారు. 21న చంద్రాయన్‌పల్లి, జంగారెడ్డిపల్లి, 6, 7, 11, 14వ వార్డులు, 22న 2, 5, 8, 12, 15 వార్డులు, 23న 3, 10, 13వ వార్డులో గ్రామసభలు నిర్వహిస్తున్నామన్నారు.

మంచాల : ఈ నెల 21 నుంచి 24 వరకు గ్రామ సభలు నిర్వ హి స్తున్నట్లు ఎంపీడీవో బాలశంకర్ తెలిపా రు. 21న లింగంపల్లి, 22న ఆరుట్ల, బోడకొం డ, చిత్తాపూర్, దాద్‌పల్లి, కాగజ్‌ఘాట్, కొ ర్రవాని తండా, రంగాపూర్ 23న ఆగపల్లి, ఆంబోత్‌తండా, చీదేడు, చెపన్నారెడ్డి గూడ, మంచాల, పటేల్‌చెర్వుతండా, సత్తితండా, తాళ్లపల్లిగూడ, ఎల్లమ్మతండా 24న అస్మ త్‌పూర్, బండలేమూరు, జాపాల, లోయప ల్లి, నోముల, తిప్పాయిగూడలో సభలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

అబ్దుల్లాపూర్‌మెట్ : ఈ నెల 21 నుంచి 24 వరకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీవాణి ఒక ప్రకటనలో తెలిపారు. 21న అబ్దుల్లాపూర్, లష్కర్‌గూడ, బలిజగూడ, పిగ్లీపూర్, 22న కవాడిపల్లి, అనాజ్‌పూర్, బండరావిరాల, జాఫర్‌గూడ, గుంతపల్లి 23న ఇనాంగూడ, చిన్నరావిరాల, బాటసింగారం, మజీద్‌పూర్‌లో గ్రామ సభలు నిర్వహిస్తున్నామన్నారు. అర్హులందరూ పాల్గొనాలని తెలిపారు.

ఆలయ భూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవు

ఇబ్రహీంపట్నంరూరల్, జనవరి 20: ఆలయ భూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవని ఎండోమెంట్ ఈవో మురళీకృష్ణ హెచ్చరించారు. ఇబ్రహీంపట్నం చెరువు కట్ట కింద ఉన్న వీరభద్ర ఆలయానికి చెందిన 2.22ఎకరాల భూమిని పరిరక్షించేందుకు సోమవారం ఆయన సూచిక బోర్డులను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ.. కొందరు అక్రమార్కులు ఆలయ భూములను ఆక్రమించుకునేందుకు యత్నిస్తున్నారని, వారిపై కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలో 16 ఆలయాలు ఎండోమెంట్ పరిధిలో ఉన్నాయని తెలిపారు. ఈ ఆలయాలకు సంబంధించిన భూములు ఆక్రమణకు గురికాకుండా సర్వే చేయించి ఫెన్సింగ్ చేయిస్తామని తెలిపారు.

వాసవీ, వనితా క్లబ్ సేవలను విస్తృతం చేయాలి

పమాణ స్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గ సభ్యులు

షాద్‌నగర్‌టౌన్, జనవరి 20 : వాసవీ, వని తా క్లబ్ సేవలను మరింత విస్తృతం చేయాలని క్లబ్ జిల్లా గవర్నర్ సరాబు అన్నారు. షాద్‌నగర్‌లోని శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయ కల్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన వాసవీ, వనితా క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. షాద్‌నగర్ క్లబ్‌కు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉందని, నూతన కార్యవర్గ సభ్యులు మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. అనంతరం వాసవీ క్లబ్ అధ్యక్షుడిగా మాణిక్యం, ప్రధాన కార్యదర్శిగా నవీన్‌కుమార్, కోశాధికారిగా సురేశ్, వనితా క్లబ్ అధ్యక్షురాలిగా పుష్పాంజలి, ప్రధాన కార్యదర్శిగా స్రవంతి, కోశాధికారిగా స్వప్నను ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో నాయకులు, సభ్యులు పాండురంగయ్య, నరసింహ, విజయ్‌కుమార్, శ్రీనివాస్, వెంకటరమణ, బాల రాజేష్, నవీన్‌కుమార్, శ్రీనివాస్, వెంకటరమణ, రమ, సురేష్, మల్లిపెల్లి శ్రీనివాస్, యంసాని శ్రీనివాస్, పెద్ది రామ్మోహన్ పాల్గొన్నారు.

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ క్యాలెండర్, డైరీలను నాయకులు ఆవిష్కరించారు. - కడ్తాల్, జనవరి 20

నేత్రదానంపై అవగాహన కల్పించాలి

కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న వైద్యులు, క్లబ్ సభ్యులు

ఆమనగల్లు, జనవరి 20 : నేత్రదానంపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని మండల వైద్యాధికారి పరీక్షిత్ అన్నారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం అధికారిణి కళావతి ఆదేశాల మేరకు సోమవారం ఆమనగల్లులోని ప్రభుత్వ దవాఖా న ఆవరణలో ఆమనగల్లు లయన్స్ క్లబ్, రాంరెడ్డి లయన్ ఐ దవాఖాన సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉ చిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పరీక్షిత్ మాట్లాడు తూ.. గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి, నేత్రదానంపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. శిబిరంలో 65 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 22 మందికి ఐవోఎల్ చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించినట్లు కంటి వైద్యులు చంద్రశేఖర్ తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ సంయుక్త కార్యదర్శి బాలకృష్ణ, పీఆర్వో పాషా, సభ్యులు వెంకటయ్య, హెల్త్ సూపర్‌వైజర్ తిరుపతిరెడ్డి, డీఈవో విష్ణు, దవాఖాన సిబ్బంది పాల్గొన్నారు.

ఆగపల్లిలో ప్రభుత్వ భూమిని రక్షించాలి

ఆదిబట్ల, జనవరి 20 : మంచాల మండల పరిదిలోని ఆగపల్లిలో ఎస్‌ఆర్ గ్రూప్ రియల్ ఎస్టేట్ సంస్థ వారు అక్రమంగా ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని సోమవారం ప్రజావాణిలో రంగారెడ్డి కలెక్టర్ నారాయణ రెడ్డికి ఆగపల్లి గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో గ్రామస్తులు దూసరి లక్ష్మన్, పూజారి భిక్షపతి, ప్రవీణ్, రఘు తదితరులు ఉన్నారు.

బీసీలు అన్ని రంగాల్లో రాణించాలి

చంద్రశేఖర్, మాణెయ్యలను సన్మానిస్తున్న బీసీ ఐక్యవేదిక సభ్యులు

షాబాద్, జనవరి 20: జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలంతా రాజకీయంగా, ఆర్థికంగా అన్ని రంగాల్లో రాణించాలని బీసీసేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ అన్నారు. సోమవారం షాబాద్‌లోని ముదిరాజ్ భవన్‌లో బీసీ ఐక్యవేదిక సమావేశం నిర్వహించారు. అనంతరం ఇటీవల గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా నియమితులైన కావలి చంద్రశేఖర్, బీజేపీ మండల అధ్యక్షుడిగా నియమితులైన మద్దూరి మాణెయ్యలను బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలంతా తమ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజా చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహులు, కుర్వ సంఘం మండల అధ్యక్షుడు పాండు, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు లింగం, మాసయ్య, గౌరవ అధ్యక్షుడు వెంకటయ్య, బీసీ ఐక్యవేదిక నాయకులు రవీందర్, సత్యంయాదవ్, స్వామి, నర్సింహులు, మహేందర్, శ్రీనివాస్‌గౌడ్, సత్తయ్య, ఆనందం, చెన్నయ్య, గౌరీశ్వర్, సుభాశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో మోటర్ పంపు ప్రారంభం

నల్లచెరువులో మోటర్ పంపును ప్రారంభిస్తున్న కిషన్ రెడ్డి

మాడ్గుల, జనవరి 20 : మండల పరిధిలోని నల్లచెరువు గ్రామంలోఉన్న హనుమాన్ ఆలయంలో బిగించిన మోటర్ పంపును సోమవారం ఏఎంసీ మాజీ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి స్థానికులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆలయం చుట్టూ ప్రహరీ నిర్మిస్తానని హామీ ఇచ్చారు. క్రికెట్‌లో ద్వితీయ స్థానం విజయం సాధించిన జట్టుకు రెడ్డి వెంకట్ రెడ్డి సమకూర్చిన రూ.7 వేల నగదును కిషన్ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బాబా, తిరుపతి రెడ్డి, బోదాసు వెంకటేశ్, నవీన్ గౌడ్, జంగయ్య, నరేందర్, ఈశ్వర్, వెంకటయ్య, అచ్చయ్య, మహేశ్, శ్రీను పాల్గొన్నారు.

మాదిగ జేఏసీ సభను విజయవంతం చేయాలి

మంచాల, జనవరి 20 : ఎస్సీ వర్గీకరణ కోసం లక్ష డప్పులు, వెయ్యి గొంతుల సభను విజయవంతం చేయాలని మాదిగ జేఏసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు బొసుపల్లి ప్రతాప్ అన్నారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు. కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 7న నగరంలో నిర్వహించే మాదిగ జేఏసీ సభను విజయవంతం చేసేందుకు ప్రతి గ్రామం నుంచి మాదిగ కార్యకర్తలను అధిక సంఖ్యలో తరలించేలా కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం నియోజక వర్గ జేఏసీ అధ్యక్షుడు కంబాలపల్లి భాస్కర్, జేఏసీ నాయకులు పల్నాటి యాదయ్య, ఏర్పుల మల్లేశ్, ఆకారం కృష్ణ, ఏర్పుల శ్రీను, పాండు, యాదగిరి, రమేశ్, బుచ్చిరాములు, పల్నాటి అరుణ్ కుమార్, పల్నాటి శివ, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

జేపీ దర్గాలో భక్తులపై దుకాణాదారుల దాడి

కొత్తూరు, జనవరి 20 : జహంగీర్ పీర్ దర్గాలో భక్తులపై పూల దుకాణంలో పని చేసే నలుగురు దాడి చేశారు. ఈ దాడిలో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ ఘటన కొత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని జేపీ దర్గాలో సోమవారం మధ్యాహ్నం జరిగింది. హైదరాబాద్‌కు చెందిన భక్తులు జేపీ దర్గాను దర్శించుకోవడానికి వచ్చారు. ఈ నేపథ్యంలో పూల దుకాణంలో పనిచేసే ఎండీ సద్దాం, ఎండీ బురమ్, ఎండీ ఫయూమ్, షేక్ అఫ్రోజ్ తమ షాపులో పూలు కొనుగోలు చేయాలని వత్తిడి చేశారు. వారు కొనుగోలు చేయకపోవడంతో ఇద్దరు భక్తులపై వారు దాడి చేశారు. స్వల్ప గాయాలైన యువకులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల విరాళం

యాచారం, జనవరి 20 : మండల పరిధిలోని మేడిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు చేయూతనిచ్చారు. పాఠశాల కార్యాలయ మరమ్మతుల కోసం 1990-91 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు సోమవారం రూ.26 వేలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉదయశ్రీకి అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ.. పాఠశాల కార్యాలయం పూర్తిగా శిథిలావస్థకు చేరిందని పూర్వ విద్యార్థులు, దాతల సహకారంతో పూర్తి స్థాయిలో మరమ్మతులు చేస్తామన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం యువత, పూర్వ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, యువజన సంఘాలు ముందుకొచ్చి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మహ్మద్ ఖాజా, తలారి మల్లేశ్, పాలోజు శ్రీనివాస్, కంబాలపల్లి యాదయ్య, తాహేరా బేగం తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి

కడ్తాల్, జనవరి 20 : మండల కేంద్రానికి చెందిన సిద్ధిగారి శివ, రాయికంటి పుల్లమ్మ ఇటీవల మృతి చెందారు. సోమవారం మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి బాధిత కుటుంబాలను పరామర్శించి, ఐదు వేల చొప్పున రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న కాలే జంగమ్మను పరామర్శించి రూ.5 వేలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మయ్య, జహంగీర్‌బాబా, భిక్షపతి, శ్రీను, మల్లయ్య, మహేశ్, రాజేందర్‌గౌడ్, శ్రీకాంత్, రమేశ్, రామకృష్ణ, రాఘవేందర్, శ్రీశైలం, సత్యం, అజయ్, కుమార్, అశోక్, శివ, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

మృతి చెందిన రైతు కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తున్న చైర్మన్ భరత్‌కుమార్‌యాదవ్

అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి 20 : బాటసింగారం రైతు సేవా సహకార సంఘంలో సభ్యులైన రైతులు మరణిస్తే వారి కుటుంబాలకు రూ. 25వేలు సంఘం తరపున అందజేస్తున్నామని చైర్మన్ చేగూరి భరత్‌కుమార్ యాదవ్ తెలిపారు. తారామతిపేటకు చెందిన మూల శ్రీరాములు గతేడాది ఆగస్టు 28న మృతి చెందాడు. ఆయన భార్య మూల అనురాధకు మండల కేంద్రంలోని సంఘం ప్రధాన కార్యాలయంలో సోమవారం రూ.25వేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు కుటుంబాలకు సహకార సంఘం అండగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ సతీశ్‌గౌడ్, రైతులు అంజయ్య, శ్రీశైలం, మేనేజర్ జక్కుల ఐలేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విహార యాత్ర

బుద్ధ విగ్రహం వద్ద విద్యార్థులు

ఇబ్రహీంపట్నం రూరల్, జనవరి 20: మండల పరిధిలోని దండుమైలారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను సోమవారం ఆసరా ఫౌండేషన్ చైర్మన్, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్ రావు సహకారంతో విజ్ఞాన, విహార యాత్రకు తీసుకెళ్లారు. ఇందులో భాగంగా నగరంలోని పలు ప్రసిద్ధ చారిత్రాత్మక కట్టడాలైన గోల్కొండ, చార్మినార్, మక్కా మసీదు, సాలార్‌జంగ్ మ్యూజియం, బిర్లా మందిర్, బుద్ధ విగ్రహం, ట్యాంక్‌బండ్ తదితర ప్రాంతాలను సందర్శించారు. పలు చారిత్రక కట్టడాలను వీక్షించిన విద్యార్థులు ఎంతో సంతృప్తి వ్యక్తం చేశారని పాఠశాల హెచ్‌ఎం గోవర్ధన్ తెలిపారు.